


యువతకు ఉపాధి కల్పనలో
అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -121 మంగళవారం 22 జూలై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే..

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం**




- 25 నుంచి రేషన్‌కార్డులు
- ఆగస్టు 10 వరకు మండలాల వారీగా పంపిణీ
- జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పాల్గొనాలి
- మనకు రైతులే ముఖ్యం.. వారికంటే ఎవరూ ఎక్కువకాదు
- అన్నదాతలకు నష్టం జరిగే పని ఎవరు చేసినా ఉపేక్షించం
- ఎరువుల లభ్యతను ఎప్పటికప్పుడు రైతులకు తెలపాలి
- కలెక్టర్లు ఉదయం 7 గంటలకే ఫీల్డ్‌లో ఉండాలి
- ఏ రోజు ఏం చేశారనే వివరాలు నాకు పంపాలి
- వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలి
- కలెక్టర్లకు అత్యవసర ఖర్చుల కింద వారి ఖాతాలో కోటి

హైదరాబాద్, **జులై21(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 15 రోజుల పాటు మండలాల వారీగా రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ప్రభుత్వానికి రైతులే ప్రాధాన్యమని, వారి కంటే ఎవరూ ఎక్కువ కాదని స్పష్టం చేశారు. అన్నదాతలకు కష్టం, నష్టం జరిగే పని ఎవరు చేసినా ఉపేక్షించేదని లేదని హెచ్చరించారు. పంటల సాగుకు తగ్గట్టుగా ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని, ఎరువుల లభ్యత వివరాలను ప్రజలకు తెలియజేసేలా ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. **మిగతాది 2లో...**




# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

**అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ**

**పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం**

న్యూఢిల్లీ ::**జులై21(జర్నలిస్ట్ వార్త):** భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్(74) రాజీనామా చేశారు. తన పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అనారోగ్య కారణాలతో, వైద్య సూచనల మేరకు రాజీనామా చేస్తున్నట్టు అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించారు. **మిగతాది 2లో...**

# దిగొచ్చిన ప్రభుత్వం

**'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం**

**ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం**

హైదరాబాద్, **జులై21(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. **మిగతాది 2లో...**



# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

**క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు విడుదల**

అమరావతి, **జులై21(జర్నలిస్ట్ వార్త):**
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, **మిగతాది 2లో...**



# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

**రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!**

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు
- విచారణకు హాజరు కావాలంటూ తేదీలు ఖరారు
- జులై 23న రావాలని రానా దగ్గుబాటికి పిలుపు


2లో.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

- గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్
- 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్
- 2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్


2లో.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

**సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం**

**రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు**

**ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్**




# సభాపర్వంలో సెగలు

**పార్లమెంట్‌లో భగ్గుమన్న ప్రతిపక్షాల నిరసనలు..**

**ప్రతిపక్ష నేతగా మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు : రాహుల్**

**జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసనకు 200 మంది సంతకాలు**



న్యూఢిల్లీ **జులై21(జర్నలిస్ట్ వార్త):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలి రోజే వాడీ వేడీగా జరిగాయి. ఇటు అధికార పక్షం, అటు ప్రతిపక్షాలు ప్రతి నిధులు పరస్పరం నినాదానాలతో హెరెత్తించారు. 'ఆపరేషన్ సిందూర్', ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత వారించినా వాళ్లు నిరసనకు దిగడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. సోమవారం లోక్‌సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత్, పాక్‌ల మధ్య యుద్ధాన్ని నేను ఆపాను అంటూ ట్రంప్ ప్రగల్భాలు పలకడంపై మోడీ సభా వేదికగా వివరించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. **మిగతాది 2లో...**

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే**

**మీడియాతో మాజీ మంత్రి హరీష్ రావు**



# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

హైదరాబాద్,**జులై21(జర్నలిస్ట్ వార్త):**
బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది.జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది.బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది.నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

హైదరాబాద్, **:జులై21(జర్నలిస్ట్ వార్త):** కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు.అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

# కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే..

ఎరువుల అంశంపై రైతులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబరుతో బోర్డులను బస్‌స్టాపలు, జనం తిరిగే ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. వానాకాలం సన్నద్ధత, వ్యవసాయం, నీటి పారుదల, సీజనల్ వ్యాధులు, విపత్తు నిర్వహణ, రేషన్‌కార్డుల పంపిణీ అంశాలపై సోమవారం సాయంత్రం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు ఉదయం 7 గంటలకే ఫీల్డ్‌కు వెళ్లాలన్నారు. ఏ రోజు ఏ కలెక్టర్ ఏం చేస్తున్నారనే విషయాలను తనకు తెలియజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి రామకృష్ణారావును ఆదేశించారు. వానాకాలంలో వరదలు, అంటువ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షంతో వచ్చే నీటిని ఒడిసిపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అవసరమైతే ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని, రాష్ట్ర స్థాయి అధికారులతో, వాతావరణ శాఖ అధికారులతో చర్చించాలని, కనీసం 3గంటల ముందుగా ప్రజలకు వాతావరణం, వర్షం వివరాలను తెలియజేయాలన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూసే అవకాశం ఉంటుందన్నారు.
రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుందని, ఇది నిరంతర ప్రక్రియ అని సీఎం రేవంత్ అన్నారు. 7లక్షల మందికి కొత్త కార్డులు ఇచ్చామని, ప్రస్తుతం రాష్ట్రంలో 96,95,299 కార్డులున్నాయని, దాదాపు 3.12 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో రేషన్‌కార్డుకు విలువ పెరిగిందన్నారు. రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు.. ఆయా జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక మండలంలో కావాలని సూచించారు. పూర్తి స్థాయిలో డిజిటల్ కార్డు ఇవ్వడానికి సమయం పడుతుందని, అందుకే ముద్రించిన కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ఇక వర్షాలు, అంటువ్యాధులు, వ్యవసాయం, రేషన్‌కార్డులు, నీటిపారుదల విషయాల్లో ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కూడా ఆయా జిల్లాల సమీక్షల్లో ప్రణాళికలు తయారు చేసుకుని కలెక్టర్లకు సూచనలివ్వాలని సీఎం అన్నారు. జాయింట్ కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, లేదా జిల్లా స్థాయి అధికారులకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బాధ్యత అప్పగించాలన్నారు.
ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు వర్షాలతో వచ్చే వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. వారికి రవాణా సౌకర్యాలు లేకపోవడం, వైద్యం సరిగా అందకపోవడం వల్లనే సమస్యలు వస్తున్నాయన్నారు. అందుకే పీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో డాక్టర్లంతా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పశువుల విషయంలో పశు సంవర్ధక శాఖను అప్రమత్తం చేయాలన్నారు.

**కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే..**

జిల్లాల కలెక్టర్లు ఉదయం 7 గంటలకు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనని సమావేశంలో సీఎం సూచించారు. ఆస్పత్రులను విధిగా పర్యవేక్షించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సీఎంవోలోని అధికారులకూ జిల్లాల బాధ్యతలు ఇస్తున్నామని, వీరు.. ఆయా కలెక్టర్లు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని అన్నారు. దీనిని సీఎస్ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆదివాసీలు, గిరిజనులు ఉండే అటవీ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో మందులు, డాక్టర్ల హాజరుపై దృష్టి సారించాలన్నారు. ఏదైనా అత్యవసరంగా ఖర్చు చేయాల్సి వస్తే.. కలెక్టర్లు తమ వద్ద ఉండే నిధులను వాడుకోవాలని, ఇంకా అవసరమైతే సీఎసకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ఖర్చు చేసేందుకు కలెక్టర్లకు పరిస్థితిని బట్టి.. రూ.కోటి వరకు వారి ఖాతాల్లో నగదు ఉండేలా చూడాలని సీఎసను ఆదేశించారు. చిన్న చిన్న అవసరాలకు కలెక్టర్లు నిధుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ వివరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తెలుసుకోవాలని, దానిని వెంటనే రైతులకు తెలియజేయాలని అన్నారు.

# సభాపర్వంలో సెగలు

**(మొదటి పేజీ తరువాయి)**
అయితే.. స్పీకర్ ఓం బిర్లా తరు వాత చర్చల్లో అందుకు అను మతి స్తానంటూ చెప్పారు. అయినా సరే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఎన్సీపీ తదితర ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు ప్రధాని మాట్లాడాల్సిందే నని పట్టుబట్టారు. సభ మొదలైన కాసేపటికే మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతి పక్షాలు పట్టువీడకపోవడంతో సభ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడం తో చివరకు నేటికి సభను వాయిదా పడింది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (ప్రతిపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ తనను మాట్లాడనివ్వట్లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ సమావేశాల్లో అధికార పక్షం పక్షపాతంతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడటానికి అనుమతి ఇచ్చారని, తనకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. 'పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. కానీ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నాతో సహా ప్రతిపక్ష సభ్యులను అనుమతించలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం వైపు ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతించినప్పుడు మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడమే సంప్రదాయం. నేను లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు నాకు ఉంది. కానీ వారు నన్ను మాట్లాడనివ్వట్లేదు. అభిప్రాయాలను తెలియజేసే అవకాశం నాకు ఇవ్వట్లేదు' అని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావిస్తూ.. వాళ్లు చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతను కూడా మాట్లాడనీయాలని, ఆయన మాట్లాడేందుకు లేచినప్పుడు అనుతించాల్సి ఉంటుందని అన్నారు.
అవినీతికి పాల్పడిన అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మపై వేటుకు రంగం సిద్ధమైంది. భారీగా నోట్ల కట్టలు పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై అభింశసన తీర్మానాన్ని ఎంపీలు పెట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజునే పార్టీలకతీతంగా ఇరు సభల్లోని 200ల మంది తీర్మానంపై సంతకాలు చేశారు. అనంతరం ఆ పత్రాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి బీజేడీ, కాంగ్రెస్, జేడీయూ, సీపీఐ(ఎం), ఎన్సీపీ తదితర పార్టీల ఎంపీలతో పాటు వివిధ పార్టీల సభ్యులు కూడా మద్దతు తెలిపారు. అభిశంసన తీర్మానంపై సంతకాలు చేసిన వాళ్లలో రవిశంకర్ ప్రసాద్, రాహుల్ గాంధీ, సుప్రియా సూలే, కెసి వేణుగోపాల్, .కె.రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు. రాజ్యసభలోనూ జస్టిస్ వర్మను తొలగించాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 50 మంది ఆయనను తొలగించాలని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్‌ను కోరారు.

# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

**(మొదటి పేజీ తరువాయి)**
తన పదవీ కాలంలో మద్దతుగా నిలిచినందుకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, పార్లమెంటు సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నట్టు వివరించారు. దేశ ఉజ్వల భవిష్యత్తుపై చాలా విశ్వాసం ఉన్నదని జగదీప్ ధన్కర్ తన రాజీనామా లేఖలో వివరించారు. ఈ మేరకు భారత ఉపరాష్ట్రపతి ఎక్స్ ఖాతా.. రాష్ట్రపతికి ఆయన పంపిన లేఖను పోస్ట్ చేసింది. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్కర్.. తన పదవికి రాజీనామా చేయటం గమనార్హం.
జగదీప్ ధన్కర్.. 2022, ఆగస్టు 11న భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 2027 వరకు ఆయన పదవీ కాలం ఉన్నప్పటికీ.. దానికి రెండేండ్ల ముందే రాజీనామా చేశారు. ఆయన అంతకముందు 1990-91 మధ్య కేంద్ర మంత్రిగా పని చేశారు. 2019-22 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన సేవలందించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న సమయంలో ఆయనకు, అక్కడి మమతా బెనర్జీ సర్కారు మధ్య తరచూ విభేదాలు తలెత్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గవర్నర్‌గా జగదీప్ ధన్కర్‌ను నియమించి కావాలనే రాజకీయాలు చేస్తోందన్న విమర్శలు ఆ మధ్య ప్రతిపక్షాల నుంచి వెల్లువెత్తాయి. అయితే గవర్నర్‌గా ఉన్న ఆయనను.. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీయే ప్రభుత్వం ఉపరాష్ట్రపతిని చేయటం గమనార్హం. ఉపరాష్ట్రపతిగా ఉన్న ఆయన.. రాజ్యసభ ఛైర్మెన్‌గా కూడా పని చేశారు. సభలో ఆయన వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా పలు సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేశారు. బీజేపీకి అనుకూలంగా ఆయన వ్యవహారముండేదని విమర్శలూ వారి నుంచి వచ్చాయి.

# దిగొచ్చిన ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**
జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

**(మొదటి పేజీ తరువాయి)**
ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫాస్ట్రక్చర్ ఏర్పాటు-చేయాలని ప్రణాళిక చేశారు.
గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు-సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

హైదరాబాద్,**జులై21(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక ఎన్నిక ల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు.రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండి పడ్డారు. కాంగ్రెస్ అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్న సాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శిం చారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని మాజీమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

**/న్యూఢిల్లీజులై21(జర్నలిస్ట్ వార్త):** బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు-బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలోరామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా? ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## - ఉద్యాన అధికారి తరుణ్

**పర్వతగిరి/జూలై21(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి తరుణ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కూరగాయల సాగుకు 100శాంతం రాయితీ రైతులకు అవగాహనా చేశామన్నారు. వరంగల్ జిల్లాలో కూరగాయల సాగు 2515 ఎకరాలు 3501 మంది రైతులు సాగు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులకు రైతులకు కూరగాయల సాగుకు వివిధ పథకాల ద్వారా రాయితీ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు.



**1.కూరగాయల నారు :**(టమాటా, వంగ, పచ్చి మిరప, క్యాబేజీ, క్యాలీఫ్లవర్)
రాయితీ : 100శాంతం రాయితీ
పరిమితి : 5 ఎకరాల వరకు ఒక్క రైతుకు
పైన సూచించినటువంటి పంటల నారు ఉద్యాన శాఖ ద్వారా సిద్ధిపేట జిల్లా, ములుగు, సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ లో రైతు సూచించిన రకం ను పెంచి ఉచితంగా అందించబడుతుంది. దీనికి గాను రైతులు సంబంధించిన రకం, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంక్ అకౌంటు జిరాక్స్ పత్రాలతో 30 రోజుల ముందు సంబంధిత ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించాలి.

**2.శాశ్వత పందిళ్ళు :** బీర, కాకర మొదలైనటువంటి తీగ జాతి కూరగాయల సాగు కొరకు ఉద్యాన శాఖ ద్వారా శాశ్వత పందిర్ల నిర్మాణం కొరకు 50% రాయితీ ఇవ్వడం జరుగుతుంది.

**శాశ్వత పందిర్ల నిర్మాణం:**
రాయితీ : రూ. 50,000/- ఒక్క యూనిట్ (1/2 ఎకరం )
పరిమితి : 2 1/2 ఎకరాలు

3.మల్చింగ్ :కూరగాయల సాగులో కలుపు సమస్యను అదిగమించడానికి ఎరువుల యాజమాన్యం మరియు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి తీయడానికి మల్చింగ్ ఉపయోగ పడుతుంది.
రాయితీ : రూ. 8,000/- ఎకరానికి
పరిమితి : 5 ఎకరాల వరకు ఒక్క రైతుకు

**4.ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం :** అంటు కూరగాయ మొక్కలు (వంగ) (గ్రాఫ్టెడ్ )భూమి ద్వారా సంక్రమించే వివిధ రకాల తెగుళ్ళను మరియు చౌడు నేలలను తట్టుకొనే విధంగా, అధిక దిగుబడి మరియు ఎక్కువ కాలం దిగుబడి ఇచ్చే విధంగా వంగలో అంటు మొక్కలను ప్రభుత్వం రాయితీ సదుపాయం కల్పిస్తుంది.
రాయితీ : రూ. 30,000 /- ఎకరానికి
పరిమితి : 1 ఎకరం వరకు మాత్రమే

**5.ట్రెల్లిసింగ్ (ఊతం):** ట్రెల్లిసింగ్ విధానంలో టమాట మరియు ఇతర కూరగాయల పంటలు సాగు చేయుటకు రాయితీ సదుపాయం కల్పించబడినది.
రాయితీ : రూ. 10,000 /- ఎకరానికి
పరిమితి : 1 ఎకరం వరకు మాత్రమే

**6.బిందు సేద్యం:** రైతులకు ఏ క్రింది విధంగా రాయితీ కల్పించబడును. కేటగిరిబిందు సేద్యంఇతరులు 80%బి. సి/సన్నకారు/చిన్నకారు
90%ఎస్. సి/ ఎస్.టి100%
తుంపర్ల సేద్యంఅన్ని కేటగిరిలు 75%ఆసక్తి గల రైతులు దివిజన్( నెక్కొండ ఖానాపూర్ చేన్నారావుపేట ) ఉద్యాన అధికారి తరుణ్ 8977714053 ని సంప్రదించాలని తెలిపారు.

## బీజేపీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ..



**తల్లాడ/జులై21(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో మండల అధ్యక్షులు చల్లానాగులు, బూత్ అధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి , పెద్ద బస్విరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయాలని పార్టీ యొక్క దిశ నిర్దేశాలను వివరిస్తూ, నాయకులలో చైతన్యాన్ని కల్పిస్తూ, నరేంద్ర మోడీ ఆశయ సాధనాలను వారు వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణరావు, మండల ప్రధాన కార్యదర్శులు పెరిక కిరణ్,రాయల రమేష్, సీనియర్ నాయకులు, కోశాధికారి ఉద్దానపూడి శ్రీనివాస్ రావు, పులి వెంకటేశ్వర్లు , వేమారెడ్డి . మహిళా ఉపాధ్యక్షులు శారదా,.మండల ఉపాధ్యక్షులు గొలమందల నరేష్, మాజీ ఉపాధ్యక్షులు సంగీతం సాయి చందు,నాయకులు వేము అశోక్.మర్శకట్ల బాబురావు, సమ్మెట రాంబాబు. సి హెచ్ నర్సింహారావు. శ్రీహరి .మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేతిరాత నిజ జీవితంలో మేలు కలిగిస్తుంది.

### చేతిరాత... భవిష్యత్తుకు బాట

### -రాత బాగుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.



**సత్తుపల్లి/జూలై21(జర్నలిస్ట్ వార్త):** మెరుగైన చేతిరాత చదువు, మార్కులు కోసం మాత్రమే కాదు.... నిజ జీవితంలో కూడా ఎంతో మేలు చేస్తుంది.మన రాత బాగుంటే మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చేతిరాత నిపుణులు రమేష్ పేర్కొన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో చేతిరాత మెరుగుదలకు శిక్షణ ఇస్తున్న రమేష్ సోమవారం సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలోవిద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.సులువైన పద్ధతిలో చేతిరాత మెరుగుదలకు సూచనలు చేశారు.పెన్ను/ పెన్సిల్ తప్పుగా పట్టుకోవడం, ఇరికించి రాయడం ,దృష్టిలోపం , పెన్ను (పెన్సిల్) పట్టుకునే విధానం సరిగా లేకపోవడంతదితర కారణాలచే అందమైన చేతిరాత అందని ద్రాక్షగా మారుతుందని పేర్కొన్నారు. చేతిరాత మెరుగుపడాలనే బలమైన కోరిక కలగడంతో పాటు నిటారుగా కూర్చుని రాయడం తెలుసుకోవాలని సూచించారు. పెన్ను (పెన్సిల్) అదిమి( వత్తి) పట్టి రాయడం వలన రైటింగ్ స్పీడ్ తగ్గడంతో పాటు చేతి వేళ్ళు నొప్పులు రావడం ద్వారా విద్యార్థులు త్వరగా అలసిపోయే అవకాశం ఉందన్నారు. తలరాత బాగుండాలంటే... చేతిరాత బాగుండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఓట్ల కోసమే మాజీ మంత్రి పాకులాట



**రాయపర్తి/జులై21(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల ఓట్లు సంపాదించడం కోసమే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ రిజర్వాయర్లుకు నీటిని విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ధర్నా చేస్తానని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చేపడం హాస్యాస్పదం అని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి ప్రజలు మర్చిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసమే మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎస్సారెస్పీ కాలువల వెంట పాదయాత్ర చేపడుతున్నారని అన్నారు.రాయపర్తి మండలాన్ని తన సొంత మండలం గా చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావు మండలాన్ని ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలని వారు కోరారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు కష్టపడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు,మార్కెట్ డైరెక్టర్ దామోదర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, కాంచనపల్లి వనజారని, మాచర్ల ప్రభాకర్,రెంటల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్,గారే బిక్షపతి,మచ్చ రమేష్ , మచ్చ నీలయ్య,పిరాని ప్రవీణ్ , అయిత కమలాకర్, చెడుపాక నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదం

**రాయపర్తి/జులై21(జర్నలిస్ట్ వార్త):** క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బంధనపల్లి,గన్నారం, రాయపర్తి,దుబ్బ తండా గ్రామాల లోని యువతకు 9 క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి,ఐత రాంచందర్, పరుపాటి రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, లేతాకుల మహేందర్ రెడ్డి, ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఐత రాజు, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత రవి, ఉబ్బని మధు,బల్లెం యాదగిరి, ఐత జంపి, రాకేష్, ప్రవీణ్,భూక్య దీప్లా నాయక్, కుక్కల భాస్కర్,దేదావత్ వెంకన్న,గారే నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎండీ బహదూర్

## -24న వైరాలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సభను జయప్రదం చేయాలి





**తల్లాడ/జూలై21(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ ఎండీ బహదూర్ ఎన్నికయ్యారు. ఆదివారం తల్లాడలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయనను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా బహదూర్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన వైరాలో జరిగే టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు హాజరవుతారని వెల్లడించారు. జర్నలిస్టులు ఐక్యతగా ఉండి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దాసరి శ్రీనివాసరావు, కె సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్, నారపోగు ప్రసాద్, గొల్లమందల ప్రేమ్ కుమార్, గొడ్ల నరసింహారావు, బోనాసీ శ్రీనివాసరావు, రేగళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సిద్ధ ఉపేందర్.

**చెన్నారావుపేట/జూలై21(జర్నలిస్ట్ వార్త):** చేన్నారావుపేట మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సిద్ధ ఉపేందర్ ను అధ్యక్షుడిగా ,ఉపాధ్యక్షుడిగా జంపాల భాస్కర్ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో యూనియన్ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలోగౌరవ అధ్యక్షులు గా కంది కృష్ణా రెడ్డి,కంది క్రిష్ణ చైతన్య రెడ్డి బండారి సత్యం లను ఎన్ను కోగా,ముఖ్య సలహా దారులు ఎం డి భాషా,అంద్ర చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి అనిల్ క్యాషియర్ ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరీ కారెడ్ల శివ,కమిటీ సభ్యులు ననుమస గవాస్కర్, వనపర్తి అనిల్,తల్లపెల్లి రమేష్,చిన్నపెల్లి శ్రీధర్,వజ్జంతి రంజిత్ ఆటో యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్





**చెన్నారావుపేట/ జూలై21 (జర్నలిస్ట్ వార్త):** బాధిత కుటుంబాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్ సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట మండలం బొజేరువు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అబ్రపురి నారాయణ పార్దీవ దేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుమారుడు రమేష్ ని పరామర్శించారు.ఉప్పరపల్లి గ్రామం జీడిగడ్డ తాండ కి చెందిన గూగులోత్ లచ్చిరామ్ కొడుకు లోకేష్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మంద ,ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్,మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి ఆవుల రాములు,మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్,మల్లారెడ్డి,మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్,నాయకులు బుల్గూరి నరేందర్, మంద యాక య్య, అందే వెంకటేశ్వర్లు,సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు,బొంత శ్రీను, ఆయా గ్రామాల అధ్యక్షులు రాధారపు బిక్షపతి బొంద్యాలు కంచ ప్రభాకర్,కనకమల్లు,మాజీ ఉప సర్పంచ్ లు కాసాని రమేష్,కుసుమ సతీష్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, శ్రీను,సాంబరాజు,రమేష్,అశోక్ యువజన కాంగ్రెస్ నాయకుడు శోభన్,వెంకట్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బంధన పల్లి లో

# కనిపించని పారిశుధ్యం

- రోడ్ల పై నిలిచిన వర్షపు నీళ్లు. -పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు.
- ఇరు కుటుంబాల మధ్య ఏర్పడిన తగాదా తో సీసీ రోడ్డు గడ్డంగా ముళ్ళకంప




**రాయపర్తి/జులై21(జర్నలిస్ట్ వార్త):**
రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం అటుకెక్కింది. గ్రామంలో ఎక్కడ చూసినా మురికి నీళ్లు, డ్రైనేజీ కుప్పలతో కాలనీ కంపు కొడుతోందనీ పలువురు గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.గత 20 రోజులుగా ఓ రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన తగదాతో ఏకంగా సీసీ రోడ్డుకు అడ్డంగా ముళ్ళ కంప మూసివేయడం తో బాటసారులు ఇబ్బందులు



ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది పట్టించుకున్న పాపానపోలేదని అంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురికినీరు రోడ్లపై నిలవడంతో నడవ లేక పోతున్నామని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో దోమలు, ఈగలతో ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న ముళ్ళకంపను తొలగించి, పారిశుద్ధ్య పనులను చేపట్టి,సీజనల్ వ్యాధుల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ధ్యేయం

**రాయపర్తి/జులై21(జర్నలిస్ట్ వార్త):**పేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని బంధన పల్లి గ్రామానికి చెందిన చిమ్మ ఎల్లమ్మ, ఎలుకపల్లి లచ్చమ్మ,చిర్ర నరేష్, మంద గోలమ్మ,ఎలుకపల్లి కొమురమ్మ, దుబ్బ తండా గ్రామానికి చెందిన డాంగి జమ్ము,దేదావత్ వసంత, డా%శీ%గి రాజేశ్వరి,దేదావత్ పర్యా కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస





మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, ఐత రామ్ చందర్, పరుపాటి రవీందర్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, తక్కేళ్లపల్లి రవీందర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,చందు రాము,పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్,ఐత రాజు, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి,జంపి, రాకేష్, ప్రవీణ్,మాజీ సర్పంచ్ భూక్య దీప్ల నాయక్, దేదావత్ కమలవెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలుకపల్లి రమేష్, జగన్,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

**93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు**

**అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**మధిర/జులై21(జర్నలిస్ట్ వార్త):**
రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర




నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

# పోలీసుల కట్టడి.. ముట్టడి

- యువత అవగాహన కలిగి ఉండాలి
- చెడు తోవ తొక్కవద్దు
- డిఎస్పి తిరుపతిరావు

**మహబూబాబాద్ భ్యూరో/జులై21(జర్నలిస్ట్ వార్త)**
కురవి,డోర్నకల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని లింగ్యతండ(బి),చిలుకోడు గ్రామాల్లో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలతో డిఎస్పి తిరుపతిరావు,మహబూబాబాద్ రూరల్,డోర్నకల్ సిఐలు భూక్య రాజేష్ నాయక్,సర్వయ్య లతో పాటు దాదాపు 60 మంది పోలీసులు గ్రామాల్లో తనిఖీ చేపట్టారు.ప్రతి ఇంటిని, ద్విచక్ర వాహనాలు,ఆటోలు,కార్లు,వ్యక్తుల గుర్తింపు కార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు.సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీన పరుచుకున్నారు.మద్యం సీసాలు,రెండు క్వింటాల బెల్లం,గుడుంబా సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్ వినియోగించాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.అవగాహన కల్పించేందుకు స్థానిక పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే డోర్నకల్ తాహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల



మండల స్థాయి అధికారులు సమావేశమయ్యారు.రాబోయే నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై దిశ నిర్దేశం జరిగింది.సబ్ ఇన్స్పెక్టర్లు వంశీధర్,సతీష్,గడ్డం ఉమ,దీపిక,మురళి రాజ్,రియాజ్ పాషా,షేక్ ఖాదర్ పాషా,సిబ్బంది తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**పర్వతగిరి/జూలై21(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని చింతనెక్కొండ గ్రామం లో గల ఎన్ జి తండా కు చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అసవత్ రవి తల్లి అసవత్ తారమ్మ సోమవారం మరణించగా వారికీ నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.ఆయనతో పాటు సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ గౌడ్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చింతనెక్కొండ మాజీ సర్పంచ్ గట్టిక మహేష్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ చారి,ఎ బి తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా వీరన్న, ఎన్ జి తండా మాజీ సర్పంచ్ బట్టు ఈర్య, %ంఎ% సెల్ అధ్యక్షులు జీడీ గట్టయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి జీడీ ప్రసాద్, బి ఆర్ ఎస్ మండల కోశాధికారి దబ్బేట నరేష్, గ్రామ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రుద్రాక్షపల్లి గ్రామం లో ఘనంగా బోనాలు జాతుర వేడుకలు

**సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**

**సత్తుపల్లి/జూలై21(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి మండలం- రుద్రాక్షపల్లి గ్రామం రుద్రాక్షపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా బోనాలు జాతుర వేడుకలు నిర్వహించారు. బోనాలు ఉత్సవాల్లో మహిళలతో కలిసి పాల్గొని బోనం ఎత్తిన.. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



## ముగ జీవులపై ఇంత కోపమెందుకు...?

**మందులు సరపర చేయడంలో ప్రభుత్వం విఫలం**

**-మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు యాదవ్**

**ఐనవోలు/జులై22(జర్నలిస్ట్ వార్త):**
ముగ జీవులపై ఇంత కోపమెందుకని,మందులు సరపర చేయడంలో ప్రభుత్వం విఫలమైందని గొర్రె మేకల పెద్దదారులమండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూఐనవోలు మండల కేంద్రంలో గొర్రెలకు మేకలకు నట్టల మందులు, సీజనలో వచ్చే వ్యాధులకు ఇప్పటివరకు గొర్ల కాపరులకు ఎలాంటి మందులు సరపర చేయడం లేదన్నారు. కనీసం అసెంబ్లీ సమావేశంలో కనీసం బడ్జెట్ కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయమని గుర్తు చేశారు. వర్ష కాలం సీజన్లో వచ్చే వ్యాధులకు మందులు సరపర చేయకపోవడంతోప్రైవేటు డాక్టర్ఆ మెడికల్ షాపులను రైతులు ఆశ్రయించడం జరుగుతుందన్నారు. ముగ జీవులపై తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే జీఎంపీస్ సంఘం ఆధ్వర్యంలో గొల్ల కురుమలందర్నీ కలుపుకొని రాస్తారోకో చేస్తామంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు



## జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలి.

**జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి**

**మహబూబాబాద్ బ్యూరో/జూలై21(జర్నలిస్ట్ వార్త):**జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలనిజిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లాభారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు అత్యవసర సమయంలో ఈనెంబర్, 7995074803 కాల్ చేసి అధికారుల సహాయం పొందాలని కోరారు.ఈ సందర్భంగా నాలుగు షిఫ్టుల వారీగా 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది.కంట్రోల్ రూమ్ నెంబర్. 7995074803కావున జిల్లాలోని ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు వచ్చిన ఈ కంట్రోల్లో సంప్రదించాలని తెలిపారు.

# కలప పట్టివేత..!

**సుమారు లక్ష రూపాయల విలువ**




**కొత్తగూడ/జులై21(జర్నలిస్ట్ వార్త):**సుమారు లక్ష రూపాయల విలువైన అక్రమ కలప సీజ్ చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని చోటు చేసుకుంది సోమవారం, విశ్వసనీయ సమాచారంతో అప్రమత్తమైన కొత్తగూడ మండల అటవీశాఖ అధికారులు బొత్తవానిగూడెం గ్రామం నుంచి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలానికి అక్రమంగా తరలిస్తున్న బొలెరో ట్రాలీ వాహనాన్ని అటవీశాఖ అధికారులు పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు.ఈ కలప సుమారు లక్ష రూపాయల విలువ ఉంటుందని దీని వెనుక ఉన్న వ్యక్తులపై విచారణ కొనసాగుతుందని అటవీ శాఖ అధికారులు అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబి జెండా ఎగరడం ఖాయం.

## బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహా రాములు



**నర్సంపేట జిల్లా 21 ( జర్నలిస్టు వార్త):**నర్సంపేట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహా రాములు అన్నారు. నర్సంపేట మండలం లోని ఇటుకాలపల్లి ఎంపీటీసీ పరిధి ఏనుగుల తండా కొండ సముద్రం తండా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోయారని ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుందన్నారు..మార్పు మార్పు అని నమ్మిన ప్రజలు యూరియా బస్తాల కోసం రోడ్లపై బారులు తీరడం కనబడుతుందన్నారు.. ప్రస్తుత ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన వందల కోట్ల పనులకు కొబ్బరికాయలు కొట్టడం తప్ప ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడిచిన స్వంతంగా ఒక్క మండలానికి కోటి రూపాయల నిధులు తేలేదన్నారు..స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నర్సంపేట ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు మనవేనని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు తాళ్లపల్లి రాంప్రసాద్ భూక్య వీరన్న జాటోత్ రవి మాజీ సర్పంచ్ బానోతు రవి బానోత్ జై కిసాన్ బాపూరావు బోడ కిరణ్ ధరావత్ వీరన్న బానోతు రవి పితావత్ కిషన్ బోడబద్రు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లలోకి వెళ్తున్న వాన నీరు

## - జెసిబి సహాయంతో తాత్కాలిక పరిష్కారం

**నర్సంపేట/జూలై21(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని పదవ వార్డులో వానకు నగర పంచాయతీ ప్రక్కన గల్లిలో ఇండ్లలోనికి వెళ్తున్నా వాన నీటిని జెసిబి తో కందకం కొట్టించి ఇండ్లను నీటమునగాకుండా చూసిన నర్సంపేట పట్టణ కార్యదర్శి పదవ డివిజన్ ఇంచార్జ్. మోటం రవికుమార్ నగర పంచాయతీ జవాన్ బోడ. మొగిలి నగర పంచాయతీ సిబ్బంది ఆలువాలా. రాజు, మహేందర్ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మనగాని. వెంకన్న కొత్తగాట్టు. ప్రశాంత్, కొత్తగట్టు. కుమార్, కుక్కల. సారంగం, కుక్కల, వేణు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



# గుర్తుతెలవని వ్యక్తి మృతదేహం లభ్యం



**గణపురం/జులై21(జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం ఆయకట్ట వద్ద స్థానికులకు సోమవారం ఉదయం ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది ఎంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న గణపురం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు మృతి చెందిన వ్యక్తి సుమారు 34 ఏళ్ల వయసు ఉంటుందని అంచనా వేశారు కాగా మృతదేహం పూర్తిగా కుళ్లిపోయింది ఐదారు రోజుల క్రితమే వ్యక్తి చనిపోయి ఉంటాడని స్థానికులు తెలిపారు కేసు దర్యాప్తు సంబంధించి పూర్తి వివరాలు తెలవాల్సి ఉంది

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## - వనవాసి కల్యాణ పరిషత్,



**కన్నాయిగూడెం/జులై21(జర్నలిస్ట్ వార్త):**పరిసరాల పరిశుభ్రత పాటించాలని వనవాసి కల్యణ పరిషత్ అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం మారుమూల గిరిజన గ్రామమైన భూపతిపూర్ గ్రామంలో వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు, రోజు వారి కార్యాచరణలో భాగంగా కాచి చల్లార్చిన గోరు వెచ్చని నిరు తాగాలని, దోమతేరాలు వాడాలని సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగిందన్నారు, 78, మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, జగదీష్, కన్నాయిగూడెం మండల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చర్ప పగడయ్యా, మాజీ ఏంపిటిసి ఆలం నర్సక్క రాంబాబు, మాజీ సర్పంచ్ చర్ప కమల. సమ్మయ్య, చర్ప కుటుంబరావు, చిరంజీవి, చర్ప నర్సింగారావు, ఆకుతోట మధుకర్, సంజీవ్ పటేల్, కుందారపు తరుణ్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి గోరి నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రులు

**భూపాలపల్లి/జూలై21( జర్నలిస్ట్ వార్త):**
శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్



స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రులుపీఎస్ నూతన భవనంలో నూతన %ూ×% దివ్యను, కుర్చీలో కూర్చోబెట్టి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే గారు మాట్లాడుతూ సోమవారం నుంచి కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ సేవలు పూర్తిస్థాయిలో



అందుబాటులోకి వచ్చాయని ప్రజలు ఏ సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించి, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాకాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

## మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పర్వతగిరి/జూలై21(జర్నలిస్ట్ వార్త):**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం మనిమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు అధ్యక్షతన సీనియర్ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీల క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు. ప్రజల్లో మార్పు వచ్చింది మోసపోయాం అని వారు తెలుసుకున్నారు. కష్టపడే ప్రతీ కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిక హెచ్చరిక వారం రోజుల్లో రైతులకి సాగునీరు ఇవ్వకపోతే పాదయాత్ర చేదాం ముఖ్యమంత్రి రేవంత్ ఇంటి ముట్టడి చేస్తాం. కొందరు నేను నీళ్ల కోసం పాదయాత్ర చేస్తే చిల్లర మాటలు మాట్లాడుతున్నారు అది



వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నా. గతంలో ఈ నీళ్ల కోసమే కదా నేను మహారాష్ట్రా లో బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో లాటి దెబ్బలు తిన్నది, వర్ధన్నపేట కి నీళ్ళకోసం కష్టపడ్డది మీ ఎర్రబెల్లి దయాన్నే అని గుర్తు చేశారు.తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిల్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" నిధులు విడుదల చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. కేసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే.పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి.నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు.ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 80శాతం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ %ద% సోషల్ మీడియా నాయకుల సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలసి గట్టిగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తిప్పి కొట్టే విధంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్ గౌడ్, యుగంధర్ రావు, శ్రీనివాస్, జిల్లా, మండల గ్రామ నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**భూపాలపల్లి/జులై21(జర్నలిస్ట్ వార్త)**యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పంమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు.



ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని



సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించారు.

# ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ శాఖ -వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు

విశాఖపట్నం,**జులై21(జర్నలిస్ట్ వార్త)**
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చిరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది.